

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## టిడ్కో చైర్మన్‌గా అజయ్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త** ఏపీ టిడ్కో చైర్మన్‌గా వేములపాటి అజయ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం గుంటూరులోని టిడ్కో కార్యాలయంలో చైర్మన్‌గా అజయ్ బాధ్యతలు అందుకున్నారు. ఈ సందర్భంగా అజయ్‌కి ఎంపి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఆయన మరిన్ని ఉన్నత స్ధానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. నెల్లూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి ఆయన విశేష సేవలు అందించారన్నారు. టిడ్కో సంస్థను బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు అజయ్ న్యాయం చేస్తారన్న నమ్మకం ఉందన్నారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు త్వరితగతిన అందించి వారిలో సంతోషం నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వేమిరెడ్డి సోదరులు కోటారెడ్డి, ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేతిగుంట పంచాయతీలో నిధులు పక్కదారి
### ఆత్మకూరు డియల్‌పిఒ విచారణ



**మర్రిపాడు, అక్టోబర్23ప్రభాతవార్త :** మర్రిపాడు మండలం కేతిగుంట పంచాయతీ నిధుల్లో భారీగా అవినీతి అక్రమాలు జరిగాయని ఆగ్రామస్తులు డిపిఒకు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎల్‌పిఒ దాసరి నారాయణరావ్ బుధవారం కేతిగుంట పంచాయతీ కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించారు. నిధుల అవినీతి, అక్రమాలపై ఫిర్యాదు చేసిన గ్రామస్తులను పంచాయతీ కార్యాలయానికి పిలిచి విచారణ నిర్వహించారు. పంచాయతీలో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగమయ్యాయని, చేసిన పనులకంటే ఎక్కువగా రికార్డుల్లో నమోదు చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రతి మూడునెలలకు ఒకసారి పంచాయతీ సమావేశం నిర్వహించాల్సి ఉండగా స్థానిక సర్పంచ్ ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. గ్రామంలో వీదిదీపాలు లేక అంధకారంలో ఉన్నామని మంచినీటి సరఫరాకు సంబంధించిన పైప్‌లైన్‌లు దెబ్బతిని తాగునీరు లేక ఇబ్బందిపడుతున్నామని ఈ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళితే పట్టించుకోలేదన్నారు. గ్రామస్తులు చేస్తున్న అభియోగాలపై , పంచాయతీ రికార్డులను డిఎల్‌పిఒ స్వాధీనం చేసుకున్నారు. పంచాయతీకి సంబంధించి గ్రామస్తుల ఆరోపణలపై పరిశీలన జరిపి నాలుగురోజుల్లో తమ నివేదికను డిపిఒకు పంపుతామని స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈయన వెంట మర్రిపాడు ఇన్‌చార్జ్ ఇఒపిఆర్‌డి జి.రమేష్, సచివాలయ కార్యదర్శి కృష్ణవేణి తదితరులున్నారు.

## రాజరాజేశ్వరి అమ్మవారికి రాగి కవచాల బహూకరణ

**నెల్లూరు, అక్టోబరు23, ప్రభాత వార్త -విద్య** నగరంలోని స్దానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి జగన్నాధరావు, పుష్పారావు దంపతులు నాలుగుకేజీల 203 గ్రాముల బంగారు పూత వేసిన రాగి కవచాలను బహూకరించటం జరిగిందని దేవాదాయశాఖ సహాయక మీషనరు, ఆలయ ఈఓ కోవూరు జనార్ధన్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బహూకరించిన కవచాల్లో రాగి హస్తాలు-4, పాదాలు-2, కిరీటం-1, కర్ణపత్రాలు-2 ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అ అభరణాలను అమ్మవారికి విశేషపూజలు గావించే సందర్భాల్లో వినియోగించటం జరుగుతుందన్నారు.



## తహసిల్దార్‌ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



**అనంతసాగరం, అక్టోబర్23ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అనంతసాగరంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వీరవసంత రావ్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సస్పెండ్ చేశారు. పొదలకూరులో 2023 జూన్ 14నుంచి 2024 జూన్ 5వరకు తహసిల్దార్ విధులు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం అనంతసాగరం మండలానికి బదిలీపై వచ్చారు. గత ప్రభుత్వ హయాంలో పొదలకూరు మండలంలో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నప్పుడు ఆయన తోడేరుకు పక్కనే ఉండే మరుపూరులో నకిలీ పట్టాలు సృష్టించి గ్రామంలో లేనివారిపేరుతో భూములు నమోదు, ఆదాయపన్ను కట్టేవారిని, భూస్వాములు, కోటీశ్వరులకు ప్రభుత్వ భూములను కట్టపెట్టారని, ఇదే తరహాలో పలికల్లులో 40ఎకరాలు, ప్రభుగిరిపట్నంలో 28ఎకరాలకు దొంగపట్టాలు సృష్టించి ప్రభుత్వ భూములను స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొండపోరంబోకు, వాగుపోరంబోకు, మేత పోరంబోకుతో సహా ఏ ప్రభుత్వ భూములను వదలిపెట్టని ఓ బడా నేత అండదండలతో ఇష్టానుసారంగా దాదాపు వెయ్యి ఎకరాల పట్టాలని పంపిణీ చేసినట్లు ఆరోపణలున్నాయి. క్షేత్ర స్థాయి విచారణ సందర్భంగా రికార్డులను పరిశీలించే క్రమంలో అన్ని విషయాలు బయటకు వచ్చాయి.

## వైఎస్ఆర్ పార్టీ అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డిని
### అభినందించిన కౌన్సిలర్ షేక్.షకిలాబేగం దంపతులు



**బుచ్చి అక్టోబర్ 23 ప్రభాతవార్త** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ మంత్రి నల్లపరెడ్డిప్రసన్నకుమార్‌రెడ్డిని బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీ 7 వవార్డు కౌన్సిలర్ షేక్.షకిలాబేగం, 7 వార్డు వైసిపి ఇంచార్జి రాష్ట్ర మైనార్టీనాయకులు డాక్టర్ అల్లాబక్షు,వైసిపి మైనార్టీనాయకులు షేక్ ఇలియాజ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధీహామి పధకం క్షేత్ర సహాయకులతో సమీక్ష



**బుచ్చి అక్టోబర్ 23 ప్రభాత వార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ఉపాధీహామి పధకం కింద పనిచేస్తున్న క్షేత్ర సహాయకులతో ఎంపిడిఒ శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాలలో పనులు జరగాలని కాలువలలో పూడిక తీయాలని తద్వారా రైతులకు నీటి పారుదల సులభంగా జరగాలని సూచించడం జరిగింది. ఎక్కడైనా దొంగ మస్టర్లు వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూలీల సంఖ్యను పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఒ పిఆర్‌డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వం కార్యకర్తలకు శ్రీరామరక్ష

**వింజమూరు, అక్టోబర్23, ప్రభాతవార్త:** తెలుగు దేశం పార్టీ సభ్యత్వం ప్రతి ఒక్కరికి శ్రీరామరక్షగా నిలవనున్నదని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఈనెల 26నుండి జరగబోయే సభ్యత్వ నమోదు డ్రైవ్ గురించి అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసదస్సుకు నియోజకవర్గంలోని సీతారామపురం, వరికుంటపాడు, ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు, కలిగిరి, కొండాపురం , జలదంకి మండలాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 26నుండి జరగబోయే సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ చాలెంజ్‌గా తీసుకొని సభ్యత్వాలు చేయించాలన్నారు. 100రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే 5లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా వర్తిస్తుందని, 10వేల రూపాయలు మట్టిఖరు ్చలకు అందిస్తుందన్నారు. ప్రతి టిడిపి కార్యకర్త, నాయకులు, వారి కుటుంబసభ్యులు, తెదేపా సానుభూతిపరులు ఈ సభ్యత్వం తీసుకోవాల్సినఅవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ గ్రామాలకు వెళ్ళి సభ్యత్వ నమోదును పండుగ వాతావరణంలో చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, గొంగటి రఘునాధరెడ్డి, అంకినపల్లి ఓబులురెడ్డి, చల్లా వెంకటేశ్వర్లు, ఇతర మండలాల ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# మద్యం షాపుల ఏర్పాటుకు నిరసనగా మహిళలు, విద్యార్దుల ఆందోళణ
## ఆందోళణలకు మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు, అక్టోబరు23 ప్రభాతవార్త-విద్య,** విద్యాసంస్దలు, గృహాల మద్య ఏర్పాటుచేస్తున్న మద్యం షాపుల ఏర్పాటును తక్షణం నిలిపివేయ్యాలని డిమాండ్ చేస్తూ బుధవారం నగరంలోని స్దానిక 16వ డివిజన్‌లోని మహిళలు,విద్యార్దులు రోడ్డుపై బైటాయించి ధర్నాందోళణ నిర్వహించారు. వీరు నిర్వహించిన ధర్నాందోళలో తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్ ్సి, నెల్లూరు నగర వైకాపా పార్టీ ఇన్‌చార్జ్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం వారితో మాట్లాడి సమస్యనుఅడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్దానిక 16వ డివిజన్‌లోని జగదీష్ నగర్‌లో జాతీయ రహదారి వద్ద మద్యం షాపులను ఏర్పాటుచేయటం విచారకరమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీతో షాపుల సంఖ్య పెరిగిపోతుందని, అత్యధికభాగం జనావాసాల్లో ఈ షాపుల ఏర్పాటును అధికార పార్టీ నాయకులు ప్రోత్సహిస్తున్నారన్నారు. దీంతో నగరంలో అధికశాతం మహిళలు రోడ్లపైకి వచ్చి ఆందోళణలను జరుపుతున్నారని గుర్తుచేశారు. జగదీష్‌రెడ్డి నగర్‌లో సుమారు 100కుపైగా కుటుంబాలు ఉండే,పాఠశాల ఉంటే ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటుచేయటం మంచి పద్దతి కాదన్నారు. అలాగే జాతీయ రహదారి పక్కన దీనిని ఏర్పాటుచేయటం ద్వారా ప్రమాదాల శాతం పెరుగుతుందన్నారు. ఇప్పటికైనా మంత్రి నారాయణ స్పందించి స్ధానిక సమస ్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. మద్యం షాపుల ఏర్పాటును విరమించేవరకు తాము ఈ ఆందోళణలను మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, నాయకులు సగిల జయరామిరెడ్డి, హుస్సేని, కార్పోరేటర్స్ మేల్లూరు మహేష్, జయలక్ష్మి, నేతాజీ సుబ్బారెడ్డి, కరిముల్లా, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపిటిడ్కో చైర్మన్‌గా బాద్యతలు స్వీకరించిన వేములపాటి

**నెల్లూరు, అక్టోబరు23 ప్రభాతవార్త-విద్య** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర టిడ్కో చైర్మన్‌గా నెల్లూరు నగరానికి చెందిన, జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ బుధవారం రాజధానిలో పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేములపాటి మాట్లాడుతు తమపై నమ్మకంతో తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఈ బృహత్తర బాధ్యతలను అప్పగించటం జరిగిందన్నారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రంలోని పేద ప్రజలు అందరికి నివాసం ఉండాలనే ప్రభుత్వ సంకల్పాన్ని పూర్తిచేస్తామనిహామీ ఇచ్చారు. కాగా నగరానికి చెందిన ఆయన టిడ్కో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించటం పట్ల పలువురు పుర ప్రముఖులు, జనసేన పార్టీ నాయకులు, చిరంజీవి అభిమాన సంఘాల ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు. శాలువాలు కప్పి, ఘజమాలలతో ఘనంగా సత్కరించారు. వేములపాటిని సత్కరించిన వారిలో జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లిఖార్జునయాదవ్, గునుకులకిషోర్, నాయకులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, కారంపూడి కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, గు ర్రం కిషోర్‌బాబు, ప్రసాద్‌యాదవ్, నూనెరుషి, నాగర్నతం యాదవ్, తదితరులు ఉన్నారు.



# శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే తీవ్ర పరిణామాలు : డియస్పీ హెచ్చరిక

**ఆత్మకూరు, అక్టోబర్23, ప్రభాతవార్త:** నివాస ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆత్మకూరు డియస్పీ ఎం.వేణుగోపాల్ హెచ్చరించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో టిడ్కో ఇళ్ళ సముదాయాల్లో బుధవారం ఉదయం పోలీసు యంత్రాంగంతో కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. గ్రామాల్లో కానీ , నివాస ప్రాంతాల్లో కానీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆత్మకూరు సబ్‌డివిజన్ పరిధిలోని 100మంది పోలీస్ సిబ్బంది ,8మంది ఎస్ఐలు, ఇద్దరు సిఐలతో 9బృందాలుగా ఏర్పడిఉదయం 6గంటలనుంచే సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈసందర్భంగా టిడ్కో ఇళ్ళలో ఉన్న లబ్ధిదారుల వివరాలను , కొత్తవ్యక్తుల సంచార సమాచార వివరాలను సేకరించామన్నారు. 12ద్విచక్రవాహనాలకు సంబంధించి అనుమతి పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నామన్నారు. ముమ్ముందు సబ్‌డివిజన్ పరిధిలో ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమాలకు ప్రజల సహకారంఅందించలని డియస్పీ కోరారు. ఈయన వెంట ఆత్మకూరు, సంగం సిఐలు గంగాధర్‌రావ్ , వేమారెడ్డిలు పాల్గొన్నారు.



# అయోడిన్ లోపం దుష్ప్రబావాలపై అవగాహన

**నెల్లూరు, అక్టోబరు23 ప్రభాతవార్త-విద్య** అయోడిన్ లోప రుగ ్మతులు నివారణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా ఫ్లోరోసిస్ అధికారిని డాక్టర్ సిహెచ్.దివ్య ఆధ్వర్యంలో నగరంలోని స్దానిక ఈఎస్ఆర్ఎం పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ దివ్య మాట్లాడుతు జిల్లా వైద్య అధికారి పెంచలయ్య ఆదేశాల మేరకు నేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు.అయోడిన్ లోపం వలన కలిగే దుష్ప్రభావాలను విద్యార్దులకు వివరించారు. మానశిక ఎదుగుదల సరిగ్గా ఉండకపోవటం, గాయిటర్, హైపో థైరాయిడిజం, క్రెటినిజం వంటి అనేక ఆరోగ్య సమస్యలు వసా ్తయని తెలిపారు. విద్యార్దులు చిన్నవయస్సు నుండే తగినంద అయోడిన్‌ను తీసుకునేలా వారి వారి తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హాసిని, డాక్టర్ ప్రతిమ, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి సభ్యత్వ నమోదుపై అవగాహన, శిక్షణను జయప్రదం చేయాలి : కావలి ఎమ్మెల్యే దగుమాటి

**కావలి, అక్టోబరు 23 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కావలి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని గుర్రం పెట్రోల్ బంకు సమీపంలోని దొడ్ల మనోహర్‌రెడ్డి-నారాయణ కళ్యాణమండపంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి శిక్షణా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కావలి నియోజకవర్గంలోని బూత్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, క్లస్టర్ ఇన్‌చార్జులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు అనుబంధ సంఘాల నాయకులు విధిగా శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. తెలుగుదేశం పార్టీ సభ్యులకు పార్టీ సభ్యత్వ నమోదుపై నిర్వహిస్తున్న అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే దగుమాటి కోరారు.

## 28న మంత్రి ఆనం ఆధ్వర్యంలో అనంతసాగరంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త** ఈ నెల 28న అనంతసాగరం మండల కేంద్రంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి ఆనం పాల్గొంటున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని కలెక్టర్ చెప్పారు. మండల స్థాయిలో ఎంపిడివో, తహశీల్దార్ ఈ విషయమై ముమ్మరంగా ప్రచారం కల్పించాలని, పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు విధిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## శ్రీ ప్రసన్నుడి హుండీ ఆదాయం 16.44 లక్షలు



**బిట్రగుంట, అక్టోబరు 23 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి హుండీల లెక్కింపు ద్వారా బుధవారం 16 లక్షల 44 వేల 440 రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ తెలిపారు. దేవస్థానంలో ఈ ఏడాది జులై 2వ తేది నుండి ఈ నెల 23వ తేది వరకు 113 రోజులకు గాను హుండీలు లెక్కించగా ఈ మొత్తం ఆదాయంగా లభించిందన్నారు. గతంతో పోలిస్తే 86 వేల 150 రూపాయలు అదనంగా వచ్చిందన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో లెక్కింపు పర్యవేక్షణాధికారిగా పార్లపల్లి గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి సి.హెచ్.యానాదయ్య, కావలి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ ఎ.లక్ష్మీనారాయణ, వివిధ సేవా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకాని పై పోలీసులకు ఫిర్యాదు



**ముత్తుకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై మాజీ మంత్రి అసత్య ఆరోపణలు చేస్తూ పోస్టర్లు పెడుతున్నారని, ఆయన ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న మాజీ మంత్రి కాకాని పై చర్యలు తీసుకోవాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ కోరారు. బుధవారం ముత్తుకూరు పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ విశ్వనాథ రెడ్డికి మండలంలోని టిడిపి నాయకులు ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పనిపాట లేకుండా తెల్లవారి లేచినప్పటి నుంచి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై వంద కోట్లు సంపాదిస్తున్నారని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కాకాని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అధికారంలో వున్నప్పుడు తన ప్యాలెస్‌లో కౌంటింగ్ మిషన్లలో డబ్బులు లెక్కపెట్టుకుంటున్నారని, అధికారం పోయిన తర్వాత ఏమి చేయాలో తెలియకుండా మా ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మట్టి నుంచి మద్యం వరకు అవినీతిలో కూరుకుపోయిన వ్యక్తి మాజీ మంత్రి కాకాణి అని ఎద్దేవ చేసారు. ఆయన అక్రమంగా సంపాదించిన లే అవుట్ నుంచి ఆయన చేసిన అక్రమాలను బయటపడే సమయం ఆసన్నమౌతున్నదన్నారు. తాను పెట్టే పోస్టులకు ప్రజలు కూడా ఛీదరించుకుంటున్నారన్నారు ఇకనైనా మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే పై చేసే ఆరోపణలు మానుకోవాలని లేకపోతే తీవ్ర పర్యావసనాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, ఏకుల కోదండరామయ్య, సర్వేపల్లి ఐటి విభాగ నాయకులు తిరుములశెట్టి సతీష్ నాయుడు, మాజీ ఎంపిపి నన్నం దీనయ్య, వావిళ్ళ జనార్ధన్, అక్కయ్యగారి ఏడుకొండలు, బొలిగర్ల శ్రీనివాసులు, నాగార్జున, శోభన్, సుంకర శ్రీనివాసులు, నరసారెడ్డి, కోటేశ్వర రావు, దాసరి శివప్రసాద్, నాటార్ నాగేంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మాజీ మంత్రి కాకాణి, ఇన్‌ఛార్జీ బుర్రా పర్యటన వివరాలు

**కందుకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** నేడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ పర్యటన వివరాలను వైసీపీ కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటన విడుదలైంది. మధ్యాహ్నం 12గంటలకు ఉలవపాడు మండలంలోని బద్దిపూడి పంచాయతీ సర్పంచ్ ఇటీవల మరణించిన అనిల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారు. మధ్యాహ్నం 1గంటలకు గుడ్లూరు మండలంలోని గుండ్లపాలెం గ్రామంలో జడ్పీటీసీ సభ్యులు బాపిరెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున వైఎస్సార్‌సీపీమండల కన్వీనర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.



## విక్కిరాలపేట, కొండికందుకూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**కందుకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** కందుకూరు మండలంలోని విక్కిరాలపేట, కొండికందుకూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాము మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులకు కావాల్సిన శనగ విత్తనాలను పంపిణీ చేయుటకు కాక్ 2 రకం పూర్తి ఖరీదు రూ.12,100, 25శాతం రాయితీ మినహా రైతు కట్టాల్సిన రూ.9075అని, జేజీ 11 రకం పూర్తి ఖరీదు రూ.9400 కాగా 25శాతం రాయితీపోను రూ.7050, కాక్ 2 రకం 1800 క్వింటాళ్లకు, జేజీ 11 రకం 5 క్వింటాళ్ళు మండలానికి మంజూరయ్యాయని, కావున రైతులు మీ రైతు సేవ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే విత్తనాలను ట్రైకోడెర్మా విరిడితో విత్తన శుద్ది చేసుకోవాలని, వేరు కుళ్ళు నుండి కాపాడుకోవచ్చని తెలియజేశారు. మండల వ్యవసాయ కార్యాలయంలో పంపిణీకి సిద్దంగా ఉన్నాయని చెప్పారు. మినుము మిని కిట్స్ వీబీఎన్ 8 రకం విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. తదుపరి పొలంలో వేసిన మినుము పంటను పరిశీలించారు. ప్రస్తుతం మినుము 15-20 రోజుల పెరుగుదల దశలో ఉన్నది కావున కలుపు నివారణకు గొర్రుతో అంతర కృషి చేయాలని, లేదా గడ్డి జాతి మొక్కల నివారణకు ఇమాజిటాఫిర్ 5 శాతం లేదా ఫోమాసఫెన్ క్విజలోపాస్ 12.5 శాతం , ఇథైల్ 5 శాతం ఎకరాకు 400 మి.లీ చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్కిరాలపేట ఉప సర్పంచ్ వై.మధుబాబు, నరిశెట్టి వారి పాలెం గ్రామ సర్పంచ్ ముప్పాళ్ళ శ్రీనివాసరావు, రెండు గ్రామాల వ్యవసాయ సహాయకులు డి.రోషిణి, కే.చంద్రిక, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## ఉప్పలపాడులోపొలంపిలుస్తోంది

**అనంతసాగరం, అక్టోబర్23ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పలపాడు లో బుధ వారం వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో పొలం పిలుస్తోంది కార క్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లా డుతూ వరిలో విత్తన శుద్ధి కిలోకి 10గ్రాముల వంతున సుబోమొనాన్ కలిపి చేయడం వలన ప్రారంభదశలో తెగుళ్ళు రాకుండా కాపాడడమే కాకుండా మొక్క ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఉల్లికోడు ఆశించే ప్రాంతాల్లో నారుమడిలో నారు తీసే వారం రోజుల ముందు సెంటుకు 120గ్రాముల వంతున కార్బోఫ్యురాన్3జి గుళికలు వేయాలని నాటిన 12నుంచి 15రోజులలోపు ఎకరాకు 10కిలోల లెక్కన మరలా కార్బోఫ్యూరాన్ 3జిగుళికలు వేయాలన్నారు. ఇల్లా చేయడం వలన ఉల్లికోడుతో పాటు కాండం తొలిచే పురుగును 20రోజుల వరకు అరికట్టవచ్చన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా లభించే వివిధరకాల స్కీముల గురించి తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు వల్లూరు శ్రావణి, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికకి ఏర్పాట్లు



**అనంతసాగరం, అక్టోబర్23ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలో ఈనెల 28న ప్రజా సమస్యల పరిష్కార వేదిక రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారా యణరెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న నేపథ్యంలో బుధవారం ఆత్మకూరు ఆర్‌డిఒ పావని ఏర్పాట్లను పరిశీ లించారు. ఈసందర్భంగా ప్రజలకు అధికారులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేయాలని మండల అధికారులకు ఆమె ఆదేశించారు. ఈకార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి, నాయకులు , అధికారులు పాల్గొన్నారు.

## టొయోటా రూమియన్ ఫెస్టివల్ ఎడిషన్

**నెల్లూరు,అక్టోబరు23 ప్రభాతవార్త-విద్య :** పండుగల సందర్భంగా తమ వినియోగదారులకు ప్రత్యేకమైన ఆనందాన్ని అందించేందుకు తమ సంస్థ నూతన రుమయన్ ఫెస్టివ్ ఎడిషన్‌ను పరిచయం చేయటం జరిగిందని టొయోటా కిర్లోస్కర్ మోటార్స్ స్కేల్స్,సర్వీస్,యూజ్డ్‌కార్స్ బిజినెస్ ఉపాధ్యక్షులు శబరి మనోహర్ పేర్కొన్నారు. బుధవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జెన్యూన్ యాక ్సెసరీస్ ప్యాకేజీ కలిగిన ఈ వాహనం పండుగలను మరితం ఆకర్షనీయంగా జరపుకోవడానికి ఉపకరిస్తుందన్నారు. ఈ వాహనంలో విశాలమైన ఇంటీరియర్ ్స నదుపాయం, అత్యున్నత ఇంధన సామర్థ్యం, 5స్పీడ్ మ్యానువల్ ట్రాన్స్ మిషన్, 6 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, అత్యధిక భద్రతా ప్రమాణాలు, శక్తివంతమైన ఇంజన్ , వంటి ఫీచర్స్ ఉన్నాయన్నారు. ఇండియన్ రోడ్లకోసం తమ వాహనాలను ప్రత్యేకంగా తయారుచేయటం జరిగిందన్నారు. ఆరు ఎడిషన్స్‌లో ఈ వాహనం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. దీనిని కొనుగోలు చేయదలచిన వారు ఆన్‌లైన్,ఆఫ్‌లైన్‌లలో వారి వాహనాలను బుక్‌చేసుకునే సదుపాయాన్ని అందించామన్నారు. సుమారు 20వేలకు పైగా యాక్సిసీరిస్‌ను ఈ వాహనం కొనుగోలుపై అందిస్తున్నామని అందరూ తమను ఆదరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల ఫలితాల ఆధారం వరి పంట విత్తుకోవాలి



**ఇందుకూరుపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** మట్టి నమూనాల ఫలితాల ఆధారంగా వరి పంట నాటుకోవాలని ఏడీఏ రాజ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని ముదివర్తిపాలెం గ్రామంలో ఏవో రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ మట్టినమూనాల ఫలితాలు ఆధారంగా ఏ పంటను వేసుకోవాలో నిర్ణయించుకోవాలని రైతులకు తెలిపారు. మట్టి నమూనాల నివేదిక ఆధారంగానే ఎరువుల మోతాదు ఉండాలని రైతులకు తెలియజేశారు. ప్రస్తుతం రబీ సీజన్‌కి అనుకూలమైన వరి వంగడాలు బీపీటీ 5204, కేఎన్‌ఎం- 1638, ఆర్ఎన్ఆర్ -15048 వరి రకాలు అని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏ శ్రీకాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కావలి వైద్యశాల ఆర్‌యంవో డాక్టర్ ప్రమీలకు సత్కారం



**కావలి, అక్టోబరు 23 ప్రభాతవార్త :** కావలి ఏరియా వైద్యశాల ఆర్‌యంవో డాక్టర్ ప్రమీలాకుమారి జన్మదినం సందర్భంగా బుధవారం పలువురు ఆమెను వైద్యశాలలో దుశ్శాలువతో సత్కరించి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంతోమంది పేదలకు ఉన్నత వైద్యం అందిస్తూ అందరి ప్రశంసలు అందుకున్న ఆమె మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగన్స్ క్రంచ్ జిమ్ అధినేత జగన్, చెనికల సాయిబ్రహ్మ, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నెల్లూరు పర్యటన

**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి. పద్మావతి ఈ నెల 25, 26వ తేదీలలో నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఓ ప్రకటనలో తెలిపారు. పిల్లలతో డ్రగ్స్ అక్రమ రవాణాను నిరోధించడం గురించి జిల్లాలో అమలవుతున్న విధానాలను వారు పరిశీలిస్తారని తెలిపారు. 25వ తేది ఉదయం 6 గంటలకు మంగళగిరి నుండి బయలుదేరి ఉదయం 10 గంటలకు నెల్లూరు చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. భోజనానంతరం 3 గంటల నుండి ఐదు గంటల వరకు బిసి, సాంఘిక సంక్షేమం, గిరిజన హాస్టల్ వార్డన్స్, అధికారులతో సమీక్షిస్తారు. 26వ తేది ఉదయం 10.30 గంటల నుండి 1.30 గంటల వరకు విద్యాశాఖలోని అన్ని విభాగాల అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు స్థానికంగా ఉన్న హాస్పిటల్స్, సచివాలయాలను సందర్శిస్తారు.

## విత్తనాలు కొనుగోలుపై జాగ్రత్తలు



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 23, ప్రభాతవార్త :** మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారిని సిహెచ్ఎస్ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని విత్తన శుద్ధిపై, వరి మొలక వచ్చే సమయంలో ఎలాంటి పద్ధతిలో ఉంటాయో వివరించారు. అదే విధంగా వరినాటిన మొదటి నుండి నానో యూరియా, డిఏపి ఎరువులు ఉపయోగాలు తెలియజేశారు. అనంతరం పశు సంవర్ధక శాఖ అధికారి జివిఓ రాజశేఖర్ మాట్లాడుతూ పశువులకు సంబంధించిన పథకాలు వ్యాధులకు మందుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఏ. అనూష, వీఏఏ డి. శివజ్ఞాన, వీఆర్ఓ మల్లికార్జున్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కల తొలగింపు



**విడవలూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చుట్టూ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు ఉండడంతో ఎంపిడివో నగేష్ కుమారి ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలచే మొక్కలు తొలగింపు చేయించారు. కార్యాలయం పరిశుభ్ర పరచడంతో ఆనంద వెలుగులో నిండిపోయింది.

## వరివిత్తనాలు రైతులు వినియోగించుకోవాలి



**విడవలూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** మండలంలోని పెద్దపాలెం, చెలికల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసా యాధికారి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల నందు బిపిటి 5204, కెఎస్ఎం 1638 రకాల విత్తనాలు ఉన్నాయి. రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే సమాచార హక్కు చట్టం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విఏఏలు సాయి లక్ష్మి, పి. ప్రవీణ్ కుమార్, తేజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన జనసేన నేతలు



**విడవలూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా పి. నరేష్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఆయనను జనసేన పార్టీ మండల అధ్యక్షులు కమతం శ్రీనాథ్ యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అంశాలు తెలియపరిచి తెలుసుకున్నారు. విడవలూరు ఎస్ఐగా రావడం చాలా సంతోషకరమైన విషయమని ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసులు, హరి, రాజ, బి. వెంకటేష్, డిజే రాఘవ, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## వలేటివారిపాలెం ఆరోగ్యకేంద్రాన్ని సద్వినియోగం చేసుకొండి



**వలేటివారిపాలెం అక్టోబరు 23, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండల ప్రాథమిక ఆరోగ్యకే ంద్రంలో సుశిక్షితులైన వైద్యసిబ్బంది,అధునాతన వైద్యపరీక్షలు,ప్రభుత్వ సిఫారుసు పొందిన మందులు అందుబాటులో ఉన్నాయని మండల వైద్యాధికారిణి డా॥ మణిదీప్తి, పోకూరు వైద్యాధికారి డాక్టర్ శివసిద్ధప్పలు అన్నారు. మండల ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తిచేశారు.ప్రజారోగ్యం నిమిత్తం క్షేత్రస్థాయి సిబ్బంది,పర్యవేక్షణ నిమిత్తం అధికార యంత్రాంగమును ప్రభుత్వం నియమించిందని అన్నారు.అయినా ప్రజలు ప్రైవేటు వైద్యులను ఆశ్రయించడం సమంజసం కాదన్నారు.బుధవారం స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారులు తమను కలిసిన పాత్రికేయులతో మాట్లాడారు.ఇటీవల వర్షాల కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో పరిసరాలు అపరిశుభ్రతకు గురైనట్లు తెలిపారు.దీంతో పలు ప్రాంతాల్లోమురుగు నీరు నిల్వకావడం వలన దోమలు ఉత్పత్తిఅవడంతో జ్వరాలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. పరిసరాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు.ఈ నేపద్యంలో ఇటీవల కాకర్లపాలెం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించినట్లు తెలిపారు.ప్రజలకు అనారోగ్యానికి గురయితే వెంటనే తమ వైద్యశాలను సంప్రదించాలన్నారు.ప్రైవేటు వైద్యుల భ్రమల్లో పడొద్దు: ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించి అధిక సమయం,శ్రమ, డబ్బు వృధా చేసుకోవొద్దని సూచించారు.వైద్యం పట్ల పూర్తి అవగాహనలేని ఆర్ఎంపీల చుట్టూతిరిగి వ్యయప్రయాసలకు గురికావొద్దన్నారు.రోగుల బాధను కొందరు అవగాహనలేని ఆర్ఎంపీలు తాతా ్కలికంగా వెంటనే తగ్గిస్తారన్నారు.అయితే అనతికాలంలోనే మరలా వెంటనే రోగబాధలు పునరావృతం అవుతాయన్నారు.తమ వైద్యశాలలో అలా ఉండదన్నారు.పూర్తి అవగాహనతో వ్యాధిని నిర్ధారించి వైద్యం చేయనున్నట్లు తెలిపారు. దీంతో రోగులకు పూర్తిస్థాయిలో ఉపశమనం కలుగుతుందన్నారు. బీపీ,డయాబెటీసీ, మలేరియా, డెంగ్యూ, సీబీపీ,క్షయ తదితర వ్యాధినిర్ధారణ పరీక్షలు,సుశిక్షితులైన టెక్నీషియన్స్,వైద్యశాస్త్రంలో పట్టాపొందిన వైద్యులు నిత్యం అందుబాటులో ఉన్నారన్నారు.వ్యాధి నిర్ధారణ అనంతరం నివారణకు తగిన మందులు సైతం ఉన్నాయని తెలిపారు.కేవలం రోగులు వైద్యశాలకు వస్తేచాలని,వ్యాధినివారణకు అవసరమైన అన్ని విషయాలు తమసిబ్బంది చూసుకుంటారని మణిదీప్తి అన్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యం నిమిత్తం లక్షలాదిరూపాయలు వెచ్చిస్తుంటే ప్రజలు నిర్లక్ష్యం చేయడం తగదని ఆమె సూచించారు.ఇప్పటికైనా ప్రజలు స్థానిక వైద్యశాలను సది ్వనియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## అంగన్‌వాడీకేంద్రంలో జన్మదినవేడుకలు



**వలేటివారిపాలెం అక్టోబరు 23, ప్రభాతవార్త :** మండలంలోని పోకూరు ఆదిఆంధ్రకాలనీ అంగనవాడీకేంద్రంలో బుధవారం ఎండ్లూరి మహేష్, రమణమ్మ దంపతుల కుమారుడు రియాన్స్ అనే 3ఏళ్ల బాలుడికి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యకర్త ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానో పాధ్యాయిని కామేపల్లి సులోచన ముఖ్యఅతిథిగా హాజరైనారు .సిబ్బంది,చిన్నారులు మరియు పలువురు గ్రామస్తుల సమక్షంలో కేక్ కట్ చేశారు.స్వీట్లు పంచిపెట్టారు. బాలుడికి జన్మదినశుబాకాంక్షలు తెలిపారు .ఉజ్వల భవిష్యత్‌ను ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బాలుని తల్లిదండ్రులు అంగన్‌వాడీకేంద్రానికి తనవంతు సహకారం అందించారు. భోజనకార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సహాయకు రాలు నయోమితోపాటు పలువురు ఉన్నారు.

## దారకనిపాడు, బసిరెడ్డిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**గుడ్లూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** మండలంలోని దారకనిపాడు, బసిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రాల పరిధిలో బుధవారం మండల వ్యవసాయాధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రవికుమార్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విత్తన మొలక శాతం ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. విత్తనం ఖరీదు ఎక్కువ కాబట్టి పంటను బట్టి వ్యవసాయ శాఖ వారు చూసించిన మోతాదు మాత్రమే వాడి అధిక ఖర్చును అదుపు చేసుకోవాలన్నారు. ఏఎంసీ నుంచి వచ్చిన అతిధి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ధాన్యం పండించి అమ్ముకోగా మిగిలిన ధాన్యం ఉన్న రైతులు తమ ధాన్యాన్ని 3 నెలల వరకు ఉచితంగా తదుపరి నామినల్ ఛార్జెస్‌తో దాచుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు జి.హరికృష్ణ, ఎస్.అనిల్ వర్మ, గ్రామ సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

## పంట వేసే సమయంలో విత్తన శుద్ధి తప్పనిసరి



**లింగసముద్రం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** పంట వేసే సమయంలో రైతులు విత్తన శుద్ధి చేసుకుని విత్తనాన్ని నాటాలని మండల వ్యవసాయాధికారి అబ్రహం లింకన్ తెలిపారు. బుధవారం మండలంలోని వీఆర్ కోట, మాలకొండ రాయునిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబి సీజన్లో శనగ సాగు చేసే రైతులు విత్తన శుద్ధి ద్వారా విత్తనమును వెతుకునే ముందు ఒక కేజీ విత్తనాలకు మూడు గ్రాముల థైరాన్ లేదా కార్బాన్, లేదా రెండున్నర గ్రాముల కార్బోడిజంతో విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. ఎరువుల యాజమాన్యంలో భాగంగా ఒక హెక్టార్‌కు 20 కేజీల నత్రజని 50 కేజీల భాస్వరంను భూమిలో వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమలో పాల్గొన్న పశువైద్య క్షేత్ర సహాయకులు ప్రవీణ్ మాట్లాడుతూ వర్షాల సీజన్ మొదలైనందున పశువులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుగా టీకాలు వేయించుకోవాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ అసిస్టెంట్ రాజేష్ మాట్లాడుతూ వర్షాల సీజన్ మొదలైనందున పశువులకు సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందుగా టీకాలు వేయించుకోవాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ అసిస్టెంట్ రాజేష్ మాట్లాడుతూ డ్రిప్, స్ప్రింకర్లు, ప్రభుత్వ సబ్సిడీతో మంజూరు అవుతాయని ఈ అవకాశాన్ని రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎస్‌కే అహ్మద్, వి.శ్రీహరి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం



**బుచ్చి అక్టోబర్ 23ప్రభాతవార్త :** మండలంలోని పంచాయితీ కార్యదర్శులతో ఎంపిడిఓ శ్రీహరి,ఇఒపిఆర్‌డి నారాయణరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు.అలాగే ఇంటిపన్నులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గ్రామాలలో డ్రైనేజిలు పూడిక తీయించాలని,త్రాగునీటిపైన ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆయన సూచించారు.ఈకార్యక్రమంలో మండలంలోని కార్యదర్శులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం చిత్రపటం అందజేత



**విడవలూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయమని జనసేన మండల అధ్యక్షులు కమితం శ్రీ నాథ్ యాదవ్, తహశీల్దార్ చంద్రశేఖర్‌కు చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించాలని పలు అంశాలు వివరించి తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసులు, హరి, రాజ, బి. వెంకటేష్, డిజే రాఘవ, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## 26న మండల మీట్

**బిట్రగుంట, అక్టోబరు 23 ప్రభాతవార్త :** బోగోలు మండల పరిషత్ ప్రత్యేక సాధారణ సమావేశం ఈ నెల 26వ తేదిన మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి మేకల సుజాత అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో పి.సుబ్రమణ్యం తెలిపారు. ఈ సమావేశం ఈ నెల 21న నిర్వహించాల్సి వుండగా తగినంత కోరం లేకపోవడంతో వాయిదా వేయడం తెలిసిందే.

## సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపిన ఎమ్మెల్యే కావ్య



**కావలి రూరల్, అక్టోబరు 23 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఇండ్ల సూర్యనారాయణ ఇటీవల మృతి చెందడంతో వారి ఉత్తరక్రియల కార్యక్రమంలో బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఇండ్ల సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కండ్లగుంట మధుబాబునాయుడు, చింతం బాబుల్‌రెడ్డి, సూరే శ్రీనివాసులురెడ్డి, మేదరమెట్ల శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ



**కావలి రూరల్, అక్టోబరు 23 ప్రభాతవార్త :** బెంగుళూరుకు చెందిన స్వర్గీయ ఎన్.కమలాదేవి జ్ఞాపకార్థం వారి కుమారులు, కోడళ్ల ఎన్. గోవిందరాజులు, శ్రీహరిణి, ఎన్.సత్యప్రసాద్, పద్మప్రసాద్‌ల సహకారంతో సంయుక్త సేవా సంస్థ ద్వారా కావలి పట్టణ సమీపంలోని బుడమగుంట గిరిజన కాలనీలోని నిరుపేదలకు భోజన ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు భోజన ప్యాకెట్లు వితరణ చేసిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. స్వర్గీయ ఎన్.కమలాదేవి పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు. దాత సత్యప్రసాద్ బెంగుళూరులో వున్నా కూడా గత నాలుగు సంవత్సరాలుగా సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు.

## రైలు పట్టాలు దాటుతుండగా మెడికల్ వ్యాపారిని ఢీకొట్టిన రైలు



**కావలి, అక్టోబరు 23 ప్రభాతవార్త :** కావలి రైలు పట్టాలు దాటుతుండగా కావలికి చెందిన మెడికల్ వ్యాపారి పొన్నగంటి మాల్యాద్రి(55)ని గుర్తు తెలియని రైలు ఢీకొనింది. బుధవారం ట్రాక్ సిబ్బంది గుర్తించి జిఆర్‌పి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం ఆయన వైకుంఠపురం అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు.

## రోడ్డు ప్రమాదంలో వెంకయ్యనాయుడు మృతి



**కావలి, అక్టోబరు 23 ప్రభాతవార్త :** కావలి వైకుంఠపురానికి చెందిన మర్రి వెంకయ్యనాయుడు(75) టివిఎస్ ఎక్స్‌ఎల్ మోపెడ్‌పై బుధవారం సిరిపురం వెళ్తుండగా పట్టణ సుచేతనగర్ వద్ద కావలి అగ్నిమాపక ఫైర్‌మెన్ కె.మధుబాబు మోటార్‌బైక్‌పై వెళ్తూ ఢీకొట్టాడు. ఈ సంఘటనలో నాయుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలిస్తుండగా అక్కడ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మల్లూరులో ఉచిత పశువైద్య శిబిరం



**ముత్తుకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి ఆర్థిక సహాయంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమం ద్వారా ఉచిత పశువైద్య శిబిరం ముత్తుకూరు మండలంలోని మల్లూరు గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ పశువైద్య శిబిరంలో 26 యదకు రాని పశువులకు వైద్యం చేసారు. 13 గర్భకోస వ్యాధులకు వైద్యం అందించారు. 40 గేదలకు, ఆవుదలకు చూడి పరీక్ష నిర్వహించారు. 52 దూడలకు నట్టలు నివారణ మందు త్రాగించారు. ఈ శిభిరంలో డిఎల్‌డిఎ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా. శ్రీనివాసరావు, నెల్లూరు డిప్యూటీ డైరెక్టర్ డా. నాగమణి, ముత్తుకూరు అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. నిర్మల, డిఎల్‌డిఎ విఎస్ డా. ఆర్. వసంతరాయులు, విఏస్ డా. వి. రాజ్యలక్ష్మి, డా. శంకర రెడ్డి, డా. గోవర్ధన్ రెడ్డి, డా. శివతేజ రెడ్డి, ట్రైనీ డాక్టర్లు, మల్లూరు అభ్యుదయ రైతులు నీళ్ళ రాంబాబు, మణికృష్ణ, నీళ్ళ రామకృష్ణ పాల్గొన్నారు.

## పొదలకూరు పూర్వపు తహశీల్దార్ వీరవసంతరావు సస్పెండ్



**పొదలకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** పొదలకూరు పూర్వపు తహశీల్దారు వీరవసంతరావు సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ మంత్రి కాకాణి ప్రోద్బలంతో వీరవసంతరావు చేయరాని తప్పులు చేశారని మరుపూరు గ్రామంలో నకిలి పట్టాలు సృష్టించి ఊళ్లో లేని వారి పేర్లతో భూముల నమోదు, ఆదాయపు పన్ను కట్టే వారికి భూస్వాములకు కోటీశ్వరులకు ప్రభుత్వ భూముల దారాదత్తం చేయడం ఇదే తరహాలో పులికల్లులో 40 ఎకరాలు, ప్రభగిరిపట్నంలో 28 ఎకరాలకు దొంగపట్టాలు సృష్టించి ప్రభుత్వ భూములను స్వాహా చేశారని అభియోగంతో దర్యాప్తు చేయగా నిజమని తేలడంతో సస్పెండ్ వేటు పడింది. ప్రస్తుతం ఆయన ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం తహశీల్దారుగా విధులు నిర్వర్తిస్తున్నారు.

## కావలి వైద్యశాల ఆర్‌యంవో డాక్టర్ ప్రమీలకు సత్కారం



**కావలి, అక్టోబరు 23 ప్రభాతవార్త :** కావలి ఏరియా వైద్యశాల ఆర్‌యంవో డాక్టర్ ప్రమీలాకుమారి జన్మదినం సందర్భంగా బుధవారం పలువురు ఆమెను వైద్యశాలలో దుశ్సాలువతో సత్కరించి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంతోమంది పేదలకు ఉన్నత వైద్యం అందిస్తూ అందరి ప్రశంసలు అందుకున్న ఆమె మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగన్స్ క్రంచ్ జిమ్ అధినేత జగన్, చెనికల సాయిబ్రహ్మ, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## టీబీని నిర్మూలించాలి

**నెల్లూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త-వైద్యం :** టీబీని నిర్మూలించేందుకు కృషి చేయడమే కాకుండా టీబీ రహిత జిల్లాగా నెల్లూరును మార్చేందుకు ప్రతి ఒక్క వైద్య సిబ్బంది కృషి చేయాలని అడిషనల్ డీఎంహెచ్ఓ, జిల్లా టీబీ, లెప్రసీ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్ వలి తెలిపారు. బుధవారం దర్గామిట్టలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో టీబీ నివారణపై కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీని నోటిఫై చేయడం, పరీక్షించడం, మందులు 100 శాతం రోగికి చేరువై సద్వినియోగం చేసుకునేలా కృషి చేయడం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు నారాయణ మెడికల్ కళాశాలలో ఎన్టీఈపీ ప్రోగ్రాం అంశాల గురించి చర్చించారు. ప్రతి వైద్య విభాగాధిపతులు సహకారంతో రాబోయే మూడు నెలల్లో వయోజనులకు టీబీ రాకుండా ఉండేందుకు 100 శాతం వ్యాక్సినేషన్‌ను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల వివిధ విభాగాల హెచ్‌డీలు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు




**వింజమూరు, అక్టోబర్23ప్రభాతవార్త:** రైతులు యాజమాన్య పద్ధతులను అనుసరించి పంటలను సాగుచేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి శివనాగప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని గుండెమడకల , ఊటుకూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లోని రైతులతో ఆర్ఎస్‌కెల్లో సమావేశమై రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను, వ్యవసాయంలో వారికున్న అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం రైతులు సాగుచేస్తున్న పంటలను పరిశీలించి ఆయన మాట్లాడుతూ రైతులు యాజమాన్య పద్ధతులను పాటిస్తూ సేంద్రీయ ఎరువులను వాడుతూ మేలైన విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు పొందాలన్నారు. విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడకుండా తగిన మోతాదులో వినియోగిస్తూ సేంద్రీయ ఎరువులకు ప్రాధాన్యతను కలిగించాలన్నారు. ప్రస్తుతం పచ్చిశనగ పంటను సాగుచేసే రైతులకు 33శాతం రాయితీపై పచ్చిశనగలు అందిస్తామన్నారు. వరివిత్తనాలు కావాల్సిన వారు వారి వారి గ్రామ పరిధిలోని రైతు శిక్షణా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. టార్పాలిన్ పట్టలు, జింక్, జిప్సమ్ కూడా అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎఇఒ మనోహర్, జడ్పీ ఎన్ఆర్ సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

## రబి సాగుకు రైతులు సన్నద్ధం కావాలి మండల వ్యవసాయాధికారి ఏ. వాసు



**పొదలకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** రబి సాగుకు రైతులు సన్నద్ధం కావాలని పొదలకూరు మండల వ్యవసాయాధికారి ఏ. వాసు పేర్కొన్నారు. బుధవారం పొదలకూరు మండలంలోని తోడేరు, పొదలకూరు గ్రామాల్లో పొలం పిలుసుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయా ధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో సాగు చేయు పప్పు దినుసు పంటల సాగులో మెలకవలు, విత్తన ఎంపిక పద్ధతులు తెలిపారు. వరి రకాలు బిపిటి 5204, కెఎన్ఎం 1658 రకాలు అందుబాటులో వున్నాయన్నారు. సాగు చేయు రైతులు ఆర్ఎస్‌కె ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని తెలిపారు. పెసరలో అధిక దిగుబడినిచ్చి పల్లాకు తెగులను తట్టుకునే రకాలు 1ఆర్ఎం -2-14, ఎల్‌జిజి - 460 లాంటి అనువైన రకాలను సాగుచేయవచ్చునని తెలిపారు. జడ్‌బిఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయ సాగులో వచ్చే దిగుబడులు, సాగుకు అయ్యే కర్చుల గురించి తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వలన మనిషి ఆరోగ్యానికి ప్రకృతికి ఎంతో మేలని తెలిపారు. ఉద్యానశాఖలోని వివిధ పథకాలు గురించి తెలిపారు. నీటి కుంటలు, ప్యాక్‌హౌస్, మూక్ షీట్‌ల వల్ల ఉపయోగాలు, వాటికి వచ్చే సబ్సీడీ వివరాలు తెలిపారు. నిమ్మ, మామిడి, కూరగాయలు తదితరాలు వేసిన రైతులకు ప్రోత్సాహకంగా ముద్ అనే పథకం కింద సబ్సీడీలు ఇస్తారని తెలిపారు. స్ప్రేయర్లు, మిని ట్రాక్టర్లు 50 శాతం సబ్సీడి కింద వచ్చి వున్నాయని తెలిపారు. రైతులందరూ వివిధ శాఖలో అమల్లో ఉన్న పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ మస్తానయ్య, జడ్‌బిఎన్ఎఫ్ ప్రజాప్రతినిధులు వెంకటరెడ్డి, శ్రీకాంత్, నరసయ్య పాల్గొన్నారు.

## ఎంపిడివో సేవలు అభినందనీయం మాజీ డిసిఎంఎస్ చైర్మన్



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 23, ప్రభాతవార్త :** మండల ఎంపిడివోగా పనిచేసిన సుబ్రమణ్యం సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీపై వెళ్లడంతో ఆయనకు బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీర చలపతి రావు శాలువాలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిడిఓ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించారని అభినందించారు. మరికొందరికి కూడా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాలి జ్యోతి, కొండా శ్రీనివాసులు రెడ్డి, ఎంపిటిసి ప్రసాద్, సర్పంచులు బచ్చు సుప్రియ, రంగారెడ్డి, హరిత, కామాక్షి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 8లక్షల రూపాయల వ్యయంతో సిసిరోడ్డు ఏర్పాటు



**వింజమూరు, అక్టోబర్ 23ప్రభాతవార్త:** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో 8లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రతి పంచాయతీలో రహదారి సౌకర్యం లేని ప్రాంతాలను గుర్తించి మొదటి ప్రాధాన్యతగా ఆయా ప్రాంతాల్లో రహదారులను నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే ఇటీవల విడుదలైన నిధులతో నల్లగొండ్లలోని ఎస్సీకాలనీలో సిసిరోడ్డు నిర్మాణం చేపట్టినట్లు టిడిపి నాయకులు అన్నపురెడ్డి తిరుపాలురెడ్డి పేర్కొన్నారు. ఈరోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో ఆ ప్రాంత వాసులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రోడ్డు నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు పాటిస్తున్నారన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ పదుతుందని టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## లోకోస్ యాప్ నూరుశాతం పూర్తికావాలి



**కోవూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి పొదుపు గ్రూపులను లోకోస్ యాప్‌లో నమోదు చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేసి నూరుశాతం పూర్తయ్యేలా వీవోఏలు తగు చొరవ తీసుకోవాలని ఏపీఎం సుబ్బారాజు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో లోకోస్ యాప్‌పై వీవోఏలకు మరింత అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకోస్ యాప్‌లో మండలంలోరి అన్ని పొదుపు గ్రూపుల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయడం వలన పారదర్శకత వస్తుందన్నారు. అదేవిధంగా అర్హత ఉన్న మహిళలకు , మహిళా వ్యాపార వేత్తలుగా మార్చేందుకు బ్యాంకుల నుంచి వారికి రుణాలు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అర్హత ఉన్న ఎస్టీ మహిళా గ్రూపులకు స్త్రీనిధి, ఉన్నతి లోన్లు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా బ్యాంకు ద్వారా రుణాలను పొదుపు గ్రూపులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రుణాల రికవరి నూరుశాతం కావాలని ఆ దిశగా పొదుపు గ్రూపుల్లో మరింత చైతన్యం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజశేఖర్, చైతన్య, రాము, తదితరులు ఉన్నారు.

## చేజర్ల నివాళులు



**కోవూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ ప్రస్తుత సర్పంచ్ అయిన లక్ష్మీకుమారి భర్త తిరుపతి రెడ్డి ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు బుధవారం వారి ఉత్తరక్రియల సందర్భంగా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి తిరుపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివకుమార్, విజయ్, శివకృష్ణ, తదితరులు ఉన్నారు.

## చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాల



**కోవూరు,అక్టోబం23 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ టీచర్, చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. ప్రతి నెల 10వ తేది లోగా చిన్నారుల యొక్క ఎత్తు బరువులు తూచి యాప్‌లో వాటిని నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

## స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి



**గంగవరం(కోవూరు), అక్టోబర్ 23 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు స్పందనలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని కోవూరు మండలం గంగవరం గ్రమ పంచాయతీలో స్పందనలో వచ్చిన అర్జీకి సంబంధించి పరిశీలన చేపట్టారు. ఈ ప్రాంతానికి చెందిన రైతు పంచాయతీ మురికి నీరు అంతా తమ పొలంలోకి వెళ్తుందని, ఈ కారణంగా తాము అనేక ఇబ్బందులు పడుతూన్నమని స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఈవోపీఆర్డీ శ్రీనివాసులు బుధవారం దానిని పరిశీలించి నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

## వంశీకృష్ణారెడ్డిని పరామర్శించిన ప్రసన్న



**కోవూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో నివశిస్తున్న కోవూరు శివాలయం మాజీ చైర్మన్ ఇలుపూరు వంశీకృష్ణారెడ్డి మాతృమూర్తి వెంకటశేషమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు బుధవారం కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శించి తమ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. నిరంజన్‌బాబురెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పి. రాధాకృష్ణారెడ్డి, మండల ప్రచార విభాగం అధ్యక్షులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు తాటిపర్తి విజయకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## దేవాలయ భూములకు బహిరంగ వేలం



**కోవూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలో వెలసి ఉన్న కామాక్షిదేవి సమేత కోమల స్వామి దేవస్థానంలో బుధవారం ఆలయ భూములకు సంబంధించి బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ దేవాలయానికి సంబంధించి సర్వే నెంబర్ 498 తదితర వాటిలో 15 ఎకరాల 85 సెంట్లు భూమి కలిగి ఉంది. ఈ మేరకు నిర్వహించిన వేలంపాటను ఆలయ కార్యనిర్వాహణ అధికారి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో 7 బిట్లుగా వేలంపాట నిర్వహించారు. మొత్తం దీనికి సంబంధించి 2,50,200 రూపాయలకు వేలంపాటలో రైతులు కైవసం చేసుకున్నారు. గత సంవత్సరం 2,24,200 కాగా.. ప్రస్తుతం ఈ సంవత్సరం 26 వేలు అధికంగా ఆలయానికి ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఎం. శ్రీకాంత్, ఆలయ రుత్వికులు మడమనూరు వెంకట సుధీర్ స్వామి, రైతులు ఉన్నారు.

## ఉన్నత పాఠశాలలో మాక్‌ఎలక్షన్ ఫార్మేషన్





**కోవూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో బుధవారం మాక్ ఎలక్షన్ కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనల ప్రకారం సోషల్ ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచులక్ష్మమ్మ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను పాఠశాల నిర్వహించడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయిని గీతామాధురి మాట్లాడుతూ ఈ మాక్ ఎలక్షన్ నిర్వహించడం వలన ప్రాథమిక దశ నుంచి విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా ఈ మాక్ ఎలక్షన్‌లో గతంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లో పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు, ఎలక్షన్ ఏజెంట్లు తమకు కేటాయించిన విధులు ఏ విధంగా నిర్వహిస్తారో అదేవిధంగా ప్రస్తుతం నిర్వహించిన మాక్ పోలింగ్‌లో విద్యార్థులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి ఉపాధ్యాయుల అభినందనలు పొందారు. ముఖ్యంగా ఈ పోలింగ్ బూత్‌లో బ్యాలెట్ పేపర్, ఓటు వేసే బాక్సులు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు. ౧. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. కృష్ణమ్మ, జె. మాధవి, భారతి, విజయకుమారి, నటరాజ్, తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ అధికారులతో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియో జకవర్గ పరిధిలోని గొల్లకందుకూరు గ్రామ ంలో రెవెన్యూ సదస్సు కార్యక్ర మంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ ట్యాంపరింగ్ రికార్డుల తారుమారుపై అధికారులు గ్రామస్థాయిలో ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామ స్థాయిలో జరిగే రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులు పాల్గొని సమస్యలను పరిష్కారం చూపుతారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎంఆర్‌ఓ లాజరస్, గొల్లకందుకూరు సర్పంచ్ దొరసానమ్మ, సజ్జాపురం సర్పంచ్ నారాయణ, ఉప సర్పంచ్ నూరేపల్లి కొండయ్య, టిడిపి నాయకులు శివారెడ్డి, దయాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్ధారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వేమయ్య, తొడేటి మురళి, నారాయణ, చింతగింజల శ్రీనివాసులు, బుజ్జి రెడ్డి, మహేంద్ర, అశోక్, గుడి మస్తానయ్య, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, నరేష్, అయ్యప్ప రాముడు, దినేష్, టి. ప్రసాద్, వెంకటేష్, బి. సుధాకర్, ప్రసాద్, నరసయ్య, పాశం గోపాలయ్య, యరగల కృష్ణయ్య, హాజరత్తయ్య, పెంచలయ్య, పోలయ్య, తిరుపతయ్య, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రబీపై రైతులకు అవగాహన




**సీతారామపుం అక్టోబర్ 23 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని బసినేనిపల్లి ,పడమటి రొంపిదొడ్ల గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చెన్నారెడ్డి మాట్లాడుతు రబీలో సాగుచేయు పంటల యాజమాన్యపద్ధతులు ఎరువులు,యాజమాన్యం,కలుపు నివారణ గురించి వివరించారు. ఎహెచ్ఎ విజయ్ మాట్లాడుతు వర్షాకాలం ప్రారంభం అయినందువల్లన మేకలు,గొర్రెలలో నట్టల నివారణకు డివార్మింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బసినేనిపల్లి గ్రామంలో సాగులో వున్న వరి పంటను పరిశీలించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. పడమటి రొంపి దొడ్ల గ్రామంలో వరినాట్లు జరుగుతున్న పొలంను సందర్శించి నారు కొసలు తుంచి నాటుట వలన కాండం తొలచు పురుగును నివారించవచ్చునని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో విఏఏ షబీనా, మార్కెటింగ్‌యార్డ్ అసిస్టెంట్ చిరంజీవి మరియు రైతులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సేవలు అద్భుతం





**బుచ్చి అక్టోబర్ 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టనంలోని ఎస్ఎస్ కళ్యాణ మండపంలో వాసవీ క్లబ్ ఇంటర్‌నేషనల్ ప్రెసిడెంట్ గుడ్‌విల్ విజిట్ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ ప్రెసిడెంట్ ఆర్ రవిచంద్రన్,వాసవీక్లబ్ ఇంటర్‌నేషన్ ట్రెజరర్ సూర్యప్రకాష్ రావు,వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ పివి సత్యనారాయణ,ఇంటర్‌నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వృద్దులకు వస్త్రాలు అందజేసి వారిని సముచితంగా గౌరవించారు. అలాగే పేద ప్రజలకు వస్త్రాలు పంపిణి చేశారు. అలాగే పేద ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు.సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకుక్రీడా సామాగ్రిని పంపిణి చేశారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ సభ్యులను సన్మానించారు.ఈ సందర్భంగా అతిధులు ఆర్ రవిచంద్రన్, సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతు వాసవీక్లబ్ ఆద్వర్యంలో ఆనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇటీవల విజయవాడ వరదభాదితులకు తమ వంతు సహాయాన్ని వాసవీక్లబ్ ద్వారా అందించడం జరిగిందన్నారు. వాసవీక్లబ్ సుమారు లక్షమంది సభ్యులున్నారని అన్నారు. వాసవీక్లబ్‌లో ఉన్న ప్రతి ఒక్కరు సేవా దృక్పధంతో పనిచేయాలని అన్నారు. మన రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పలుచోట్ల వాసవీక్లబ్ ఆద్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యలు వాసవీక్లబ్‌లో చేరాలని వారు పిలుపునిచ్చారు. వాసవీక్లబ్‌లో చేరేందుకు వచ్చిన వారిని ఆహ్వానించి వాసవీ క్లబ్‌ను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈకార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో వాసవీక్లబ్ జోన్ చైర్మన్ సొల్లేటిప్రభాకర్, చార్టెడ్ ప్రెసిడెంట్ తిరివీధి రాధాకృష్ణయ్య, డిస్టిక్ ప్రోగ్రామ్ ఆపీసర్ కారం శెట్టి ప్రసాద్,క్లబ్ ప్రెసిడెంట్ గాదంశెట్టి శ్రీనివాసులు, వాసవీక్లబ్ సెక్రటరీ మాలేపాటి రవికుమార్, ట్రెజరర్ బచ్చు సుబ్బారావు,ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎం.వి శేషయ్య, సీనియర్‌నాయకులు ఇనుగూరు బాలయ్య, దుగ్గిశెట్టి హరినాద్,బండారు వేణుగోపాల్, యూత్‌నాయకులు ఇనుగూరు సునీల్,పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మొదట అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చార్‌డెట్ ప్రెసిడెంట్ తిరివీధి రాధాకృష్ణయ్యను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## బుచ్చిలోఫైర్‌స్టేషన్‌కు స్థల పరిశీలన



**బుచ్చి అక్టోబర్ 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మలిదేవి కాలువపక్కన డంపింగ్‌యార్డును తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు,ఎంపిడిఒ శ్రీహరి పరిశీలించారు.ఈడంపింగ్‌యార్డు స్థలంలో 30 సెంట్లు ఫైర్ స్టేషన్‌కి కేటాయించడం జరిగిందని వారు తెలిపారు. ఫైర్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు కూడా అయినట్లు తెలిపారు. ఇక్కడ ఉన్న చెత్తను తరలించుటకు స్వచ్చాంధ్ర కార్పోరేషన్ టెండర్లు పిలివడం జరిగిందని అన్నారు. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించ లేదన్నారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి చెత్తను తరలించి తరువాత ఫైర్‌స్టేషన్ నిర్మాణం పనులు ప్రారంభిండం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ కార్యక్రమాలు తెలియపరచాలి



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 23, ప్రభాతవార్త** మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సర్వసభ సమావేశం ఎంపిడివో సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మండల ప్రజాప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు జరిగేటప్పుడు అధికారులు తెలియపరచాలని కోరారు. అదే విధంగా మండలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం కోసం వచ్చిన నిధులు చేసిన పనుల గురించి అధికారులు వెల్లడించారు. ఎంపిపి గాలి జ్యోతి, ఈఓపిఆర్‌డి సాయి ప్రసాద్, పిఆర్ఏఈ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ హరిత, మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన సబ్‌రిజిస్ట్రార్



**వింజమూరు,అక్టోబర్23ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను బుధవారం వింజమూరు సబ్‌రిజిస్ట్రార్ వి.కోటేశ్వరరావ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఇటీవలే బదిలీల్లో భాగంగా వింజమూరు సబ్‌రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించానన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల ఇబ్బందులను గుర్తిస్తూ వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా రిజిస్ట్రేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.499లకే అపోలోలో రొమ్ము క్యాన్సర్ పరీక్షలు - ఈనెల మాత్రమే.. సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త -వైద్యం** అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను రూ.999లకే అపోలో ఆసుపత్రి డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ తెలిపాడు. బుధవారం ప్రపంచ రొమ్ము క్యాన్సర్ పరీక్షన్ని అపోలో ఆసుపత్రి యాజమాన్యం ఈ పత్ర్యేక ప్యాకేజీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీరాం సతీష్,అంకాలజీ సర్జన్ బి.మనోబిరామ్, డాక్టర్ సి.హరితలు మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ వరకు ఈ ప్రత్యేక రాయితీ అమల్లో ఉంటుందన్నారు.ఈ అక్టోబర్ మాసాన్ని ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా జరుపుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భాన్ని పురష్కరించుకుని నెల్లూరు అపోలో హాస్పిటల్ అతి తక్కువ ఫీజులతోనే రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. 45 సంవత్సరాల వయస్సు కన్నా తక్కువ ఉన్న మహిళలకు రూ.1499ల విలువ జేసే బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు కేవలం రూ.499లకే నిర్వహిస్తు న్నామని, అలాగే 45 ఏళ్ల పైబడిన వారికి రూ.1409లు విలువ జేసే పరీక్షలను రూ.499లకే నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 31వ తేదీ వరకు అమలయ్యే ఈ ప్రత్యేక ప్యాకేజీ స్క్రీనింగ్ పరీక్షలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివిధ రకాల క్యాన్సర్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అపోలో హాస్పిటల్ వివిధ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు క్యాన్సర్ నివారణకు అతి తక్కువ ఫీజులతోనే వైద్య పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నామని డాక్టర్ శ్రీరాం సతీష్, డాక్టర్ మనోభిరామ్, డాక్టర్ హరిత పేర్కొన్నారు. అన్నీ రకాల క్యాన్సర్ వ్యాధులను గుర్తించే అధునాతన వైద్య పరికరాలు, నిపుణులైన వైద్య బృందం నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ముందుగానే గుర్తిస్తే ఎలాంటి క్యాన్సర్ రోగాలనైనా నివారించవచ్చని చెబుతూ.. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ ఎక్కువ శాతం నమోదువుతుందని, ఈ తరుణంలో మహిళలు ముందస్తుగా రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించుకుంటే దాన్ని నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో అపోలో హాస్పిటల్ నెల్లూరు యూనిట్ హెడ్ బాలరాజు, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**సైదాపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త** ఆధునిక సాగు పద్ధతిలో రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి, ఉద్యానవనశాఖ మండల అధికారి ఆనంద్ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చీకవోలు గ్రామ రైతు సేవ కేంద్రంలో మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖకు సంబంధించిన అనుబంధ శాఖలతో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఆధునిక వ్యవసాయం,తక్కువ పెట్టుబడితో అధికలాభాలు, ప్రభుత్వ తదితర పథకాలపై రైతులకు వివరించారు. రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలేరమ్మ జాతర మహోత్సవం



**సైదాపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త** సైదాపురం గ్రామ శక్తి స్వరూపిణి శ్రీశ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవం రెండో రోజులైన బుధవారం ఘనంగా నిర్వహించారు. చావిడి వీధిలో అమ్మవారిని నిలుపుదలచేసి భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను కమిటీ సభ్యులు నిర్వహించారు.రాపూరు సీఐ విజయ్‌కృష్ణ,ఎస్సై కాంతికుమార్, మండల నాయకులు, ప్రజలు అమ్మ వారిని దర్శించుకున్నారు.

## ఫ్యాక్టరీకి దారి ఏర్పాటుపై జేసీ పరిశీలన



**సైదాపురం, అక్టోబర్ 23, ప్రభాతవార్త** మండల పరిధిలోని చాగణంరాజుపాలెం గ్రామ సమీపంలో ఉన్న కాత్యాయని మినరల్స్ ఫ్యాక్టరీకి దారి ఏర్పాటుపై నెల్లూరు జిల్లా జేసీ కార్తీక్ బుధవారం పరిశీలించారు. ఈ ఫ్యాక్టరీకి సంబంధించి దారి విషయమై యాజమాన్యం అల్లూరు శంకర్‌రెడ్డి వినతిమేరకు జేసీ కార్తీక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయనతో పాటు నెల్లూరు ఆర్డీఓ సంతోషి అనూష, తహశీల్దార్ రమాదేవి, డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, వీఆర్వోలు సూర్యకుమార్, హజరత్తయ్య తదితరులు ఉన్నారు.

## పెండింగ్ రెవెన్యూ సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తా



**మర్రిపాడు,అక్టోబర్23ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ పరమైన సమస్యలపై దృష్టి కేంద్రీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అనిల్‌కు మార్ పేర్కొన్నారు. మర్రిపాడు మండల డి ప్యూటీ తహసిల్దార్‌గా ఆయన విధులు నిర్వ హిస్తున్నారు. ఇక్కడ తహసిల్దార్‌గా పనిచేస్తు న్న స్వప్న మెడికల్ లీవ్ పెట్టడంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అనిల్‌కుమార్ బు ధవారం ఇన్‌చార్జ తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయంలో మండల ప్రజలకు అందు బాటులో ఉంటానన్నారు. భౌగోళికంగా మర్రిపాడు మండలం జిల్లాలోనే పెద్ద మండలంగా ఉందన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్‌కు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ , రైతులకు సంబంధించిన భూ సమస్యలపై దృష్టికేంద్రీక రిస్తామన్నారు. అనిల్‌కుమార్‌ను పలువురు కలిసి అభినందించారు.

## నిశ్చితార్ధ వేడుకల్లో వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరురూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త** గుంటూరులోని శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మనవడు విష్ణుసాయి సాత్వికల నిశ్చితార్ధ వేడుకల్లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో కామినేని శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ తదితరులు ఉన్నారు.

## రీ సర్వే గ్రామ సభలు రైతులకు ఉపయోగకరం



**కోవూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న ఈ రీ సర్వే గ్రామ సభలు రైతులకు ఉపయోగకరమని, వాటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు తహసీల్దార్ నిర్మలానంద బాబా అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామ సచివాలయంలో బుధవారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ తమ పొలాలకు సంబంధించి ఏమైనా మార్పులు , చేర్పులు ఉంటే ఈ గ్రామ సభకు సంబంధిత రైతులు అర్జీ రూపంలో ఇస్తే వాటిని పరిశీలించి వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేసేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. మొత్తం ఈ గ్రామ సభకు 39 అర్జీలను రైతుల నుంచి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, సర్వేయర్ రమేష్ గౌడ్, పాటూరు సచివాలయ సర్వేయర్ సూర్య, గ్రామ రెవెన్యూ అధికారి మస్తాన్, తదితరులు ఉన్నారు.

## సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలి



**కోవూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఉద్యోగస్తులు తమకు కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వెల్ఫేర్ అసిస్టెంట్ వారి వారి సచివాలయ పరిధిలో పీఎం విశ్వకర్మ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా వారివారి పరిధిలో ఎస్టీ తెగల వారికి ఇంకనూ ఆధార్ కార్డు లేకపోతే అటువంటి వారిని గుర్తించి వారికి ఆధార్ కార్డు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ప్రతి వెల్ఫేర్ అసిస్టెంట్ వారి వారి పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి సోమ, గురువారాల్లో టాయిలెట్‌ను పరిశీలించి ఐఎంఎంఎస్ యాప్‌లో వాటిని నమోదు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ల వారీగా పనితీరుపై సమీక్షించారు.

## ర్యాగింగ్ చేస్తే కఠిన చర్యలు



**నెల్లూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త-వైద్యం** ఎవరైనా, ఎంతటి వారైనా ర్యాగింగ్ చేస్తే వారికి కఠిన శిక్షలు తప్పవని ప్రభుత్వ పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోవిందు అన్నారు. బుధవారం దర్గామిట్టలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్య విద్యన భ్యసిస్తున్న విద్యార్థులతో యాంటి ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో ఒకరిద్దరిపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు అప్పులు చేసి కోచింగ్‌లు ఏర్పాటు చేసి తమ బిడ్డలను డాక్టర్ కోర్సులో చేర్పిస్తున్నారన్నారు. మెడికల్ కళాశాలకు వచ్చిన జూనియర్లను సీనియర్లు ర్యాగింగ్ పేరిట ఏడిపిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ర్యాగింగ్ భూతానికి అమాయక విద్యార్థినీ, విద్యార్థులు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ భిన్న రాష్ట్రాల నుంచి వచ్చిన వారు డాక్టరన కోర్సు చదువుతున్నారన్నారు. వీరి భాష, దుస్తులు, ఆహారపు అలవాట్లలో భిన్నత్వం సహజంగా ఉంటుందన్నారు. వీరిని కించపరిచినా, జూనియర్ బాలికలను వాట్సప్ సందేశాల ద్వారా ఇబ్బంది పెట్టినా, కళాశాల బయట బాధపడే మాటలు మాట్లాడినా కళాశాల నుంచి సస్పెండ్ చేస్తామన్నారు. అప్పుడు డాక్టర్ కల కూడా చెదరిపోతుందన్నారు. అందువల్ల సీనియర్లు, జూనియర్లను సోదరభావంతో చూడాలని తెలిపారు.

**ర్యాగింగ్ చేస్తే ఉక్కుపాదంః సీఐ రోశయ్య** నాలుగో నగర పోలీసు స్టేషన్ సీఐ రోశయ్య మాట్లాడుతూ ర్యాగింగ్ చేసినట్లు తెలిస్తే అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రొఫెసర్లు మానవతా దృక్పథంతో కేసులు పెట్టకపోయినా తన దృష్టికి వస్తే తాము విచారణ జరుపుతామన్నారు. ఈ విచారణలో ర్యాగింగ్ జరిగినట్టు రూఢి అయితే అప్పుడు ఫిర్యాదుదారులతో సంబంం లేకుండా కేసులు పెట్టి జైలుకు పంపిస్తామన్నారు. అలా చట్టంలో ఉందన్నారు. ఎంతో గౌరవించే వృత్తికి న్యాయం జరిగేలా విద్యార్థులు కష్టపడి చదువుకుని సమాజానికి మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. న్యాయవాది గిరి మాట్లాడుతూ చదువుకుని సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. న్యాయవాది గిరి మాట్లాడుతూ రాగింగ్‌కు పాల్పడితే కఠినమైన శిక్షలుంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర, డాక్టర్ మస్తాన్‌భాషా, డాక్టర్ గీతారెడ్డి, డాక్టర్ మునీర్‌కన్నా, డాక్టర్ గంగాధర్, డాక్టర్ కళారాణి, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపి టిడ్కో చైర్మన్‌కి కలువాయి జనసేన అభినందనల వెల్లువ




**కలువాయి అక్టోబర్ 23 ప్రభాతవార్త** ఏపి టిడ్కో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వేములపాటి అజయ్‌కుమార్‌కి కలువాయి జనసేన వీర మహిళ తోక ప్రవల్లిక ,మండల నాయకులు అభిమానులు పెద్దఎత్తున అభినందనలు తెలిపారు.విజయవాడలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వేములపాటి అజయ్‌కుమార్ బుధవారం పదవీ బాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన చాంబర్‌లో మండల నాయకులు ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఇద్దరు సీనియర్ అసిస్టెంట్లకు సూపరింటెండెంట్ లుగా ఉద్యోగోన్నతి



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 23,ప్రభా తవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహి స్తున్న వి.పద్మావతి,ఎమ్.ఎన్.ఏ సిద్ధిఖిలకు సూపరింటెండెంట్ లుగా ఉద్యోగ న్నతి కల్పిస్తూ కమిషనర్ సూర్యతేజ బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు.అనంతరం ఇద్దరి ఉద్యోగులకు కమిషనర్ చేతుల మీదుగా ఆ ఆదేశాలు పొందారు.నూతన విధుల నిర్వహణలో మరింత మెరుగైన ప్రతిభను కనబరచాలని కమిషనర్ ఆకాంక్షించారు.

## డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 23,ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య స్థానిక అల్లీపురంలోని డంపింగ్ యార్డును పలు ఫిర్యాదు మేరకు బుధవారం పరిశీలించారు.యార్డు లోపల వరకు చెత్త సేకరణ వాహనాలు వెళ్లకుండా గేటు సమీపంలోనే వ్యర్థాలు వేస్తున్నది గమనించి, ఇలాంటి విధానం సరికాదని సిబ్బందిని హెచ్చరించారు.తడి పొడి చెత్తను తప్పనిసరిగా విడివిడిగా సేకరించి డంపింగ్‌కూడా విడివిడిగా చేయాలని ఆదేశించారు.ఈ కార్యాలయంలోని సంబంధిత విభాగం అధికారులకు తెలిపారు.అనంతరం డంపింగ్ యార్డు పక్కన నిర్మించిన స్క్రాప్ షెడ్ ను పరిశీలించి వారు నగరపాలక సంస్థ ద్వారా ట్రేడ్ లైసెన్సు పొందారా లేదా విచారించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శానిటరీ సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సరయుహీరోలో దీపావళికి ప్రత్యేక ఆఫర్లు



**నెల్లూరు,అక్టోబరు23 ప్రభాత వార్త-విద్య** నగరంలోని స్థానిక రామూర్తినగర్‌లోని సరయుహీరో షోరూంలో దీపావళి పండులను పురస్కరించుకుని నూతన హీరో వాహన్ని కొనుగోలు చేసిన వినియోగదారులకు ప్రత్యేకమైన రాయి తీలతో పాటూ ఆకర్షనీయమైన బ హుమతులను అందించటం జరు గుతుందని సరయుహీరో షోరూం అధినేత అప్పలరాజ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక షోరూంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తమ హీరో మోటార్‌సైకిళ్లను కొనుగోలు చేసిన వారికి రూ.15999 ఎమ్మార్పీ కలిగిన స్మార్ట్‌వాచ్, గ్రైండర్, ప్రముఖ కంపెనీకి చెందిన ట్రావెలింగ్ సూ టోకేస్ సెట్స్,గోడుకు, కాఫీకప్, రూ. 10వేలు విలువచేసే టపాసుల గిఫ్టుబాక్స్‌లు అందించటంతోపాటూ యాక్సిసిరీ స్‌ను ఉచితంగా అందించటం జరుగుతుందన్నా రు. అలాగే స్కూటీ గోనుకోలు చేసిన వినియోగదారులకు పైగిఫ్టులతోపాటూ యాక్సిసిరీస్ పై 50శాతం రాయితీ ఇస్తున్నామన్నారు. హీరో సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా తయారుచేసిన నూతన ఈవీ వాహనం వీడా కొనుగోలుపై అతిభారీ డిస్కౌంట్ అందుబాటులో ఉన్నా యన్నారు. ఈ వాహనంపై రూ.40వేల వరకు సంస్థ డిస్కౌంట్‌ను ప్రకటించింది ని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు టాక్స్ రూ.19999 ఆదా కానుంద న్నారు. ఈవీ వాహనం కొనుగోలు చేయదలచిన వారికి ఇది మంచి అవకాశమని స్పష్టంచేశారు. అలాగే సా ్పట్ ఎకే ్సంజ్, స్పాట్ ఫైనాన్స్, వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. విని యోగ దారులకు నమ్మకమైన సర్వీసులను ఇస్తూ అందరికి మన్ననలను అందుకున్న తమకు మరింత ఆదరిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అప్పల దిలీప్‌కుమార్, సంస్థ మేనేజర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## "అమ్మ" ఎక్ఛేంజ్ ఆఫర్స్‌ను సద్వినియోగం చేసుకోండి



**నెల్లూరు,అకో ్టబరు23 ప్రభాతవార్త-విద్య** దసరా,క్రిస్టమస్ పండుగల సందర్భంగా తమ షోరూంలో భారీ ఎక్స్ఛేంజ్ మేళాను నిర్వహిస్తున్నామని అమ్మ ఫరీ ్నచర్స్ అధినేత గడ్డం సుజన్ తెలిపారు. బుధవారం స్థానిక షోరూంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతు ప్రపంచ స్థాయి ఫరీ ్న చర్‌ను సింహపురికి పరిచయం చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. పండుగల సందర్భం గా ప్రజలు అందరూ నూతన ఫర్నీచర్స్‌తో పండుగలను సంతోషంగా జరుపు కోవాలని ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను ప్రవేశపెట్టామన్నారు. వినియోగదారులు వారి వద్ద ఉన్న పాత సోఫాలు, మంచాలు,దీవాన్‌కాట్స్, పరుపులు వంటి వాటిని తమ షోరూంకు తీసుకువచ్చి , వారికి నచ్చిన ఫర్నీచర్‌తో ఎక్స్ఛేంచ్ చేసుకోవచ్చున్నారు. అలాగే ఎక్స్ఛేంజ్ ఫర్నీచర్‌తోపాటూ నూతన వస ్తువుల కొనుగోలుపై జీరో వడ్డీతో బజాజ్ ఫైనాన్స్ సౌకర్యాన్ని అందిస్తున్నామన్నారు. అలాగే దీపావళికి బారీ డిస్కౌంట్‌ను కూడా ప్రవేశపెట్టామన్నారు. వినియోగదారులు అందరూ తమను ఆదరించాలని ఆయన కోరారు. సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వార్త

రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని తోటపల్లి గూడూరు, కందుకూరు రూరల్, లింగసముద్రం, కొండాపురం, దుత్తలూరు, నెల్లూరు సిటీ నందు దర్గామిట్ట, కల్చరల్, నెల్లూరు బార్కస్‌లలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
సెల్ నెం: 7675867756